# న్యాయస్థానాలపై నమ్మకం పెరిగింది
**- చిలకం మధుసూధనరెడ్డి**


చిలకం మధుసూధనరెడ్డి

ధర్మవరం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో న్యాయస్థానాలపై ప్రజల్లో నమ్మకం మరింత పెరిగిందని ధర్మవరం జనసేనాని చిలకం మధుసూధనరెడ్డి తెలిపారు. అక్రమ కేసుల్లో 53 రోజులపాటు జైలులో గడిపిన చంద్రబాబుకు మంచి తీర్పు ఇచ్చిందని ఆయన తెలిపారు. చంద్రబాబు ఆనారోగ్యాన్ని పరిగణలోకి తీసుకుని ఈ తీర్పు ఇచ్చినట్లు తాము భావిస్తున్నామని తెలిపారు. ఇది శుభపరిణామమన్నారు. న్యాయమే గెలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. న్యాయస్థానాలు నిష్పక్షపాతంగా పనిచేయకపోతే వైసిపి ప్రభుత్వ ఆగడాలకు అడ్డుకట్ట ఉండేది కాదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు జనసేన-టిడిపి పొత్తుకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సంద్భంగా వారు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబునాయుడు జిందాబాద్, జనసేన-తెలుగు దేశం పార్టీల పొత్తు వర్ధిల్లాలని నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రజలకు టిడిపి-జనసేన ఉమ్మడి పార్టీవైపే ఉన్నారని ఆయన తెలిపారు.

# అంగన్‌వాడీ సమావేశాలు దేవాలయాల్లోనా
- అంగన్‌వాడీలకు మండలానికొక కార్యాలయం నిర్మించరా
- అగళి నుంచి ఇరిగేపల్లికి 1.5 కిలోమీటర్లు.. అక్కడ సచివాలయ భవనాలు.. ఇక్కడా సచివలాయ భవనాలు

అగళి, అక్టోబర్ 31 ప్రభాతవార్త


దేవాలయంలో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు తక్కువ జీతంతో అంగన్‌వాడీ కేంద్రాలను నడుపుతూ చిన్నారుల ఆలనా పాలనా చూస్తున్నారు. మండలానికి పదుల సంఖ్యలో అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆ కేంద్రాల కార్యకర్తలకు సెక్టారు మీటింగ్ నిర్వహించుకోవాలంటే ఏ పాతబడిన ఇళ్లో దేవాలయాలో గతి. దశాబ్దాల కాలంగా అంగన్‌వాడీల పరిస్థితి ఇదే. ెండు రోజుల క్రితం జరిగిన సెక్టారు సమావేశం కూడా దేవాలయంలో నిర్వహించారు. ప్రతి మండలంలోనూ 50 నుంచి 100 అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటాయి. దాదాపు 200 మంది దాకా అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు ఉంటారు. వారికి సమావేశం నిర్వహించుకోవాలంటే అత్యవసర మీటింగ్ ఉన్న వారికి దేవాలయాలే దిక్కు. ప్రభుత్వం ప్రతి పంచాయితీలోనూ సచివాలయం కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, ఆర్‌బికె కేంద్రాలు ఇలాంటివి నిర్మిస్తున్నారు. అగళి నుంచి ఇరిగేపల్లికి ఒక్క కిలోమీటర్ లేదు. అక్కడి నుంచి ఉల్లెకెరకు 1.5 కిలోమీటర్ అక్కడి నుంచి బ్యాడిగెరకు 3 కిలోమీటర్లు. అగళి నుంచి నర్సాంబుదికి 2.5 కిలోమీటర్లు, నర్సాంబుది నుంచి మధూడికి 3 కిలోమీటర్లు, మధూడి నుంచి కొమరేపల్లికి 3 కిలోమీటర్లు, కొమరేపల్లి నుంచి ఆలూడికి 2.5 క ఇలోమీటర్లు మధూడి నుంచి ఇనగలూరుకు 3 కిలోమీటర్లు ఇలా రెండు మూడు కిలోమీటర్ల వ్యవధిలోనే లక్షలాది రూపాయల వ్యయం చేసి సచివాలయ భవనం, ఆర్‌బికె కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు ఇలా మిగతా భవనాలు నిర్మిస్తున్నారు. దశాబ్దాలుగా చిన్నారుల ఆలనా పాలనా చూస్తునన అంగన్‌వాడీలకు మాత్రం మండల కేంద్రంలో ఒక్క సమావేశం మ ందిరం కూడా లేదంటే వారి పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకుని అంగన్‌వాడీలకు సమావేశం నిర్వహించుకోవడానికి మండలానికి ఒక భవనాన్ని నిర్మించాలని కోరుతున్నారు.

# బాబుకు బెయిల్ రావడంతో కార్యకర్తలు, నాయకులు టపాసులు పేల్చి హర్షం

అగళి, అక్టోబర్ 31 ప్రభాతవార్త


ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి బాబు జిందాబాద్ అంటున్న కార్యకర్తలు

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలులో 52 రోజులపాటు జుడీషియల్ రిమాండ్‌లో పెట్టారు. 53వ రోజు హై కోర్టు అతని ఆరోగ్య రీత్యా డాక్టర్ల సూచన మేరకు కంటి ఆపరేషన్ చేయించుకోవాలని ఇతర చర్మ వ్యాధులు ఉన్నాయని, ఆ రిపోర్టు మేరకు హై కోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. బెయిల్ మంజూరు కావడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు అగళి బస్టాండ్ ప్రాంతంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. జైబాబుజైజై బాబు అంటూ నినాదాలు చేశారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని రాబోవు రోజుల్లో సుప్రీం కోర్టులో ఈ కేసు క్రాస్ పిటీషన్ ద్వారా వీగిపోతుందని కొట్టి వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో గత రెండు రోజుల క్రితం జాతి, కుల మతాలకు అతీతంగా సైబరాబాద్‌ను నిర్మించి 25 ఏళ్ల అనంతరం కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారని, లక్షలాది మంది తరలి వచ్చారని, ఇప్పుడు కూడా చంద్రబాబును చూడటానికి వస్తే పోలీసులు ఆంక్షలు విధజంచారని, ఇది సరైన పద్ధతి కాదని, మేము పాకిస్తాన్‌లోనో.. ఉత్తర కొరియాలోనో లేమని, ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామని, ఇలాంటి విజనున నాయకున్ని జైలులో పెడితే అభివృద్ధి కుంటు పడుతుందని జగన్ పాలన విధ్వంసంతో మొదలై అతని పాలనలో రాష్ట్రం 25 ఏళ్లపాటు వెనక్కి వెళ్లిందని, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయాలంటే ముందు చూపు ఉన్న చంద్రబాబుకే అది సాధ్యమని తెలుగుదేశ ంపార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, ఫైనాన్స్ నారాయణప్ప, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాజన్న, వెంకటేష్, కరియన్న, బసవరాజు, ఏటిఎం కరియన్న, చిగనాగప్ప, కన్వీనర్ కుమారస్వామి, జడ్పిటిసి ఉమేష్, శివకుమార్, జయరామ్, రెడ్డి, రవికుమార్, కెంచప్ప, శ్యాము, తిప్పేస్వామి, గురుమూర్తి, భూతరాజు, రామచంద్రారెడ్డి, అఖీమ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి తక్షణం క్షమాపణ చెప్పాలి
**- బిజెపి మహిళా మోర్చ**

పెనుకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త


సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన బిజెపి శ్రేణులు

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిజెపి మహిళా మోర్చ నాయకులను తీవ్రంగా ఖండించారు. తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లాలో భారతీయ జనతాపార్టీ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు మహాలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా మోర్చ నాయకురాలు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్య లక్ష్మి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమృతయాదవ్, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిలు సుభద్రమ్మ, విక్టోరియా రాణి, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మిదేవి, ముత్యాలమ్మ, చంద్రకళ, జిల్లా కార్యదర్శి ఏనుముల రామకృష్ణ, సీనియర్ నాయకులు రామాంజినేయులు, యువమోర్చ జిల్లా అధ్యక్షులురవితేజ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పరిగి ఎంపిటిసి చంద్రశేఖర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, కో కన్వీనర్ రవి, మండల అధ్యక్షులు సుభాష్‌చంద్రబోస్, సూర్యనారాయణ, జిల్లా యువ మోర్చ ప్రధాన కార్యదర్శి బాలగోపాల్, హనుమంత్ యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దఎత్తున టీడీపీ సంబరాలు..!
**- చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం, మిఠాయిల పంపిణీ**

ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త


చంద్రబాబు చిత్రపటంతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు బెయిల్‌పై విడుదల కావడంతో నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో టీడీపీ శ్రేణులు మంగళవారం సాయంత్రం పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. పార్టీ కార్యాలయం నుండి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు చిత్రపటంతో ప్రదర్శనగా కవితా హోటల్ కూడలికి చేరుకొని అక్కడ చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబుపై ప్రభుత్వం కక్షపూరితంగా పెట్టిన అక్రమ కేసులు వీగిపోవడం ఖాయమని నిజాన్ని ఎవరూ ఎక్కువ కాలం నిర్బంధించలేరన్నారు. వచ్చే ఎన్నికల్లో నియంతృత్వ జగన్ పాలనకు చరమ గీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, వి.సుంకర త్నమ్మ, యర్రగుంట్ల వెంకటేష్, ప్యారం కేశవానంద, యేళ్ళ తిమ్మప్ప, పి.రాజేష్, కె.ఖలందర్, కొంకా సిద్దప్ప, శంకర సుదర్శన్, మనిచౌదరి, యం.రామాంజినేయులు, యం.వరప్రసాద్, ఈడిగ వేణుగౌడ్, సన్నా, తాజుద్దీన్, సుంకన్న, జగదీష్, బాబు, ప్రభాకర్, గోపాల్, ప్రసాద్‌నాయక్, నిమ్మల ప్రసాద్, లాలుస్వామి, మీనుగ పెద్దన్న, పల్లా నరసింహులు, గమ్ ప్రభాకర్, రామకృష్ణ, నాగేశ్వరరావు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చురుగ్గా కొనసాగుతున్న ప్లాట్లకు నంబర్లు వేసే ప్రక్రియ..!
**-సర్వే నంబర్లు 589/5, 603, 628/2,డిలో 560 మందికి ఇంటిస్థలాలు-వారం రోజుల్లో పూర్తి కానున్న ప్రక్రియ, లబ్దిదారులకు అందనున్న కొత్త పట్టాలు**

ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త


రాయంపల్లి రోడ్డు లేఅవుట్‌లో ప్లాట్లకు నంబర్లు వేస్తుండగా పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కోర్టు కేసు వరిష్కారమైన భూమిలో లబ్దిదారులకు ఇంటిస్థలాలు చూపే ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోంది. కోర్టులో కేసు నడుస్తున్న కారణంగా నాడు 560 మంది లబ్దిదారులకు ప్రభుత్వం పట్టాల స్థానంలో హామీ పత్రాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే అక్టోబర్ 17న భూమి యజమానులు కోర్టులో కేసును ఉపసంహారించు న్నారని నాడు హామీ పత్రాలు పొందిన లబ్దిదారులందరికీ దశల వారిగా స్థలాలు చూపుతామని 21వ తేదీన తహశీల్దార్ కార్యాలయంవద్ద రెవిన్యూ అధికారులు, అధికార పార్టీ నాయకులతో కలిసి ప్రకటించారు. ఈక్రమంలోనే 30వ తేదీ లబ్దిదారులు కొలిమి లేఅవుట్‌లోని 589/5 సర్వే నంబర్‌లోకి తరలిరాగా వారిలో ఎవరెవరికి ఎక్కడెక్కడ స్థలాలు చూపుతారన్న విషయమై కొంత గంధరగోలం ఏర్పడింది. ఈక్రమంలోనే అధికారులు 589/5లో 252 మందికి, 603, 628/2డిలో 308 మందికి ప్లాట్లకు నంబర్లువేసి స్థలాలు చూపుతామని ఎవరెవరికి ఎక్కడ స్థలాలు చూపేది లబ్దిదారుల పేర్లను మంగళవారం ప్రకటిస్తామన్నారు. అందులో భాగంగానే సోమవారం సాయంత్రానికి కొలిమ లేఅవుట్‌లోని ఈద్గా పక్కనగల సర్వే నంబర్ 589/5లో ప్లాట్ల రాళ్లకు నంబర్లు వేసే కార్యక్రమం పూర్తి కాగా మంగళవారం రాయంపల్లి రోడ్డులోని లేఅవుట్ సర్వే నంబర్లు 603, 628/2డిలో ప్లాట్లకు నంబర్లు వేశారు. బుధ లేదా గురువారం నుంచి లబ్దిదారులకు అధికారులు ప్లాట్లు చూపనున్నట్లు సమాచారం. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ పత్రాల్లో సర్వే నంబర్లు లేకపోవడంతో ఎవరికి ఎక్కడ ప్లాట్లు చూపుతారన్న విషయమై లబ్దిదారుల్లో అయోమయం కొనసాగుతోంది. ఎవరికి ఎక్కడ ప్లాట్లు వస్తాయో ఆయా లేఅవుట్లలో లబ్దిదారుల జాబితాలు ప్రదర్శిస్తే ఈ గంధరగోలానికి తెరపడుతుందని పలువురు సూచిస్తున్నారు. కాగా మంగళవారం రాయంపల్లి లేఅవుట్‌లో ప్లాట్లకు నంబర్లు వేసే కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ యం.నరసింహులు, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైసీపీ నాయకులు యం.బసవరాజు, కె.గోవిందు, మూలగిరిపల్లి ఓబన్న, అంగడాల అంజి, బి.మల్లికార్జున, కమ్మటి రామాంజినేయులు, జోగి భీమన్న తదితరులు పర్యవేక్షించారు.

# కూల్చివేసిన సభా వేదికవద్దే ఇందిరాగాంధీ 39వ వర్ధంతి
**-వేదికను వెంటనే పునఃనిర్మించాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త


కూల్చివేసిన వేదిక గోడపై ఇందిరాగాంధీ చిత్రపటం ఉంచి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దివంగత ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 39వ వర్ధంతిను మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణంలోని ఎన్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలోని అధికారులు కూల్చి వేసిన చారిత్రక సభా వేదికవద్దే వినూత్నంగా నిర్వహించింది. కూల్చివేసిన వేదిక మొండి గోడలపైనే ఇందిరా గాంధీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలవేసి పూజలుచేసి నివాళులర్పించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి హోదాలో ఇందిరాగాంధీ ఉరవకొండకు వచ్చి బహిరంగ సభలో ప్రసంగించడానికి నాడు శాశ్వత ప్రాతిపదికన నిర్మించిన సభా వేదికను కళాశాల అధికారులు అనాలోచిత నిర్ణయంతో కూల్చి వేయడం జరిగిందని దాన్ని పునః నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శులు సోనియా శీన, అబ్బాస్, మండల కన్వీనర్ ఇంద్రావతి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు సుధాకర్, ఖాన్, యువజన కాంగ్రెస్ నాయకుడు రాము తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా మున్సిపల్ కౌన్సిల్ మీట్


కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త : యదావిధిగానే తాగునీరు, పారిశుద్ధ్యం, మౌళిక వసతుల కల్పనకై కౌన్సిలర్ల డిమాండ్ల నడుమ మున్సిపల్ కౌన్సిల్ మీట్ సజావుగా సాగింది. మంగళవారం చైర్‌పర్సన్ వన్నూర్‌బీ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ దుకాణాల అద్దెల రెన్యువల్‌తో పాటు పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. జగనన్న కాలనీల్లో మౌళిక వసతుల కల్పనకై 11.28 కోట్ల విలువైన అంచనాలు ప్రతిపాదించారు. అదేవిధంగా ప్రజా సౌకర్యార్థం నూతనంగా 67 మంది సిబ్బందిని ఔట్‌సోర్సింగ్ విధానంలో తీసుకోవడానికి నూతన వాహనాలకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో కమీషనర్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దేశ సమైఖ్యత ప్రతి విద్యార్థి బాధ్యత
**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ**

ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త


సమైఖ్యతా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

దేశ సమైఖ్యత ప్రతి విద్యార్థి బాధ్యతని ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైఖ్యతా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని జాతి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత సమాజంలో జరుగుతున్న హింస, విద్వేషాలు, జాతి విచ్ఛిన్నతకు వ్యతిరేఖంగా పోరాడి దేశ సమైఖ్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు వాలంటీర్లచే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యు.సీతారామగుప్త, బి.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయంలో 30శాతం పొదుపు చేసుకుంటే సుఖమయ జీవితం
**-ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్బంగా ప్రముఖ సైకాలజిస్టు వై.సురేష్‌బాబు**

ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త

యువతీ యువకులు తాము ఆర్జిసున్న ఆదాయంలో 30శాతం డబ్బును పొదుపు చేసుకుంటే భవిష్యత్తు సుఖమయంగా ఉంటుందని ప్రముఖ సైకాలజిస్టు వై.సురేష్‌బాబు సూచించారు. మంగళవారం ప్రపంచ పొదుపు దినోత్సవం పురస్కరించుకొని ఆయన యువతీ యువకులకు పలు సూచనలు చేశారు. పొదుపు దినోత్సవ ఇతివృత్తమైన 'నీ రేపటిని జయించు'కు గల ప్రత్యేకతను వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయసు నుండే పొదుపుపట్ల అవగాహన కల్పించాలని, వ్యక్తి శ్రేయస్సే దేశ శ్రేయస్సుగా, వ్యక్తి అభివృద్ధే దేశాభివృద్ధి అన్న నినాదంతో అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు వివిధరకాల పొదుపుమార్గాలను అనుసరించడం వల్ల భవిష్యత్తుపై భయాలను విడనాడి సంతృప్తికరమైన జీవితాన్ని ఆస్వాదించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అనేక పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వై.సురేష్‌బాబు సూచించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సమైఖ్యతా దినోత్సవం
**- సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి**

ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త


పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సమైఖ్యతా దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఉక్కుమనిషి పటేల్ జీవిత చరిత్రలను విద్యార్థులకు వివరించి ప్రతి ఒక్క విద్యార్థి ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమైఖ్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఖాదర్‌ఖాన్, శివప్రసాద్, వృత్తి విద్యా విభాగం సీనియర్ అధ్యాపకులు ప్రసాద్‌రెడ్డి, జయప్రకాష్, బాషా, నసీమ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో...** మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్‌జయంతి ఘనంగాజరిగింది. పటేల్‌చిత్రపటానికి ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్‌అలీ సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలోని 562 సంస్థానాలను విలీనం చేయడంలో ఎంతో ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమైఖ్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వెంకటేష్‌నాయక్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం
**-ప్రభుత్వ ఆసుపత్రివద్ద, ప్రైవేటు బస్టాండుల్లో జండా ఎగురవేసిన నాయకులు**

ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త


ప్రభుత్వాసుపత్రివద్ద ఏఐటీయూసీ జండా ఎగురవేస్తున్న దృశ్యం

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అనుబంధ ఏఐటీయూసీ కార్మిక సంఘం 104వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఉరవకొండలో ఘనంగా జరిగింది. స్థానిక ప్రభుత్వాసపత్రివద్ద ఆటో, ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, ప్రైవేటు బస్టాండులో ఈశ్వర్ అల్లా తోపుడుబండ్ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లి కార్జున, సహాయ కార్యదర్శి కురుగంట మనోహార్, వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్ హాజరై ఏఐటీయూసీ జెండాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభల్లో వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బలహీనపర్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. ఏఐటీయూసీ ఎల్లపుడూ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. కాగా నియోజకవర్గంలోని కొనకొండ్ల, ఆమిద్యాల, హావళిగి, విడపనకల్లులో ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు వన్నూరమ్మ, తోపుడు బండ్ల సంఘం నాయకులు చక్రధర్, చెన్నరాయుడు, గంగాధర్ పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదలపై టిడిపి శ్రేణులు హర్షం

చిలమత్తూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త

స్కిల్ డవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం బెయిల్‌పై విడుదల కావడంతో మండల టిడిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం చిలమత్తూరు బస్టాండ్ ఆవరణలో బాణసంచా పేల్చి బాబుకు మద్దతుగా ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌బికె అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ రావడంతో గోనుగుంట్ల వర్గీయుల సంబరాలు

ధర్మవరం టౌన్; అక్టోబర్ 31 ప్రభాతవార్త


సంబరాలు జరుపుకుంటున్న గోనుగుంట్ల వర్గీయులు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడంతో ఆనందం వ్యక్తం చేస్తూ గోనుగుంట్ల వర్గీయులు సంబరాలు జరుపుకున్నారు. మాజి ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక ఎన్‌టిఆర్ సర్కిల్ నందు ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చారు. అనంతరం చేనేత విగ్రహం వద్ద కూడా వారు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబుకు జేజేలు పలికారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్లనే చంద్రబాబు జైలుకు వెళ్ళాల్సి వచ్చిందని వాపోయారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబుకు అంతిమ విజయం ఖాయమన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని తెలిపారు. కోర్టుల్లో నిష్పక్షపాతంగా విచారణ జరిగితే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని వారు ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబుకు లభించిన ప్రజల మద్దతు అనితరసాధ్యమన్నారు. 53 రోజులనుండి జరుగుతున్న న్యాయపోరాటంలో చోటుచేసుకున్న ప్రజాస్పందనను గమనించిన ప్రభుత్వ పెద్దలు భయాందోళనకు గురయ్యారని వారు తెలిపారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదలతో టిడిపి నాయకులు సంబరాలు

అమరాపురం,అక్టోబర్ 31,ప్రభాతవార్త:


ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టయి సుమారు 52 రోజుల పాటు జైలు జీవితం గడిపిన చంద్రబాబు నాయుడు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో టిడిపి పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు.మడకశిర నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన అమరాపురం నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం చంద్రబాబు విడుదల సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమం నందు టిడిపి పార్టీ జిల్లా కార్యదర్శి నరిసింహమూర్తి,మండల టిడిపి అధ్యక్షులు గణేష్.మాజీ ఎంపిపి కృష్ణమూర్తి,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జైకుమార్,రాష్ట్ర వాల్మీకి సాధికారిక సభ్యుడు అనిల్ కుమార్,సీనియర్ టిడిపి నాయకడు నాగోనిపల్లి మంజునాథ్,మాజీ ఎంపిటిసి చంద్రప్ప,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆగ్రహారం నవీన్,దాదా పీర్,వాల్మీకి సాదికార సభ్యుడు మంజునాథ్,పట్టణ అధ్యక్షుడు నాగరాజు,మత్మదేవపల్లి హనుమంతరాయ,క్లస్టర్ ఇంచార్జ్ కవికుమార్,బంగారుపాలెం హనుమంతరాయ,గురుసిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ఆలదపల్లి యందు కూడా చంద్రబాబు విడుల సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

# ఆనందంలో తెలుగుతమ్ముళ్లు
**- బికె.సాయి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ**

రొద్దం, అక్టోబర్ 31 ప్రభాతవార్త


బికె.సాయి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో బికె.పార్థసారధి తనయుడు బికె.సాయి ఆధ్వర్యంలో మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడుకు బెయిల్ వచ్చిందన్న విషయం తెలియగానే మండలంలోని నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు శ్రేయోభిలాషులు సాయంత్రం నాలుగు గంటల సమయానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వైఎస్ఆర్ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ మెయిన్ బజారు ఆంజినేయ స్వామి గుడి చిన్నయ్య టి కొట్టు మీదుగా భారీ ఎత్తున బాణా సంచ పేల్చుతూ నినాదాలు చేస్తూర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. అన్యాయం కొన్ని రోజులేనని న్యాయమే ఎప్పటికైనా గెలుస్తుందని చంద్రబాబు విషయంలో అదే జరిగిందని ఎన్నికుట్రలు చేసినా చంద్రబాబునాయుడు ఏమి చేయలేరని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే పలు రకాల కేసులు పెట్టిన నిర్దోషి అని న్యాస్థానంలో తీర్పు రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఇప్పటికైనా కక్షపూరిత పనులు మాని రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంఠ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీఎంపిటిసిలు నాయకులు చంద్ర, అక్బర్ నాయుడు, నాగరాజు, సుబ్బరాయుడు, నారాయణ, తిమ్మయ్య, ఎల్.వెంకటరాముడు, రుద్ర ప్రసాద్, నాగ నరసింహమూర్తి, పెద్ద చీక్కల్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా రూపకల్పనపై మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు

గుత్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త


తహశీల్దార్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గౌడ్

గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ వ్యవహారంలో పలు అవకతవకలు జరుగుతున్నట్లు టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ తహశీల్దార్ మహబూబ్‌బాషకు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఆయన కార్యాలయంలో తహశీల్దార్‌తో మాట్లాడుతూ ఓటర్ల తొలగింపు, నూతన ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు అంశాల్లో బిఎల్‌ఓలు సరిగా వ్యవహరించడంలేదన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా వెలువడిన నేపథ్యంలో తనకు నూతన జాబితా ఇవ్వాలని ఆయన కోరారు. భూ సమగ్ర రీ సర్వేలో తరాలుగా వస్తున్న భూముల కొలతల్లో తక్కువగా వస్తున్నాయని ఆయన తహశీల్దార్‌కు విరించారు. అధికారులతో సంప్రదించిన పిమ్మట ఓటర్ల జాబితా అందచేస్తామని, రీ సర్వేలో లోటుపాట్లు లేకుండా చూస్తామని తహశీల్దార్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు రవిశంకర్‌గౌడ్, బద్రివలి, అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యదర్శులు అబ్దుల్‌జిలాన్, కోనేటిగోవిందు, దిల్‌కా శీనా, క్లస్టర్ కన్వీనర్లు శ్రీకాంత్‌చౌదరి, మహమ్మద్‌అలి, నాయకులు ఎస్ఎం బాష, వేణు, రియాజ్, కిట్టా, అబ్దుల్, జక్కా వీరన్న, సూరి, సర్పంచు భరత్, మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

07ATP31.qxd:07ATP31.qxd 01/11/23 10:32 PM Page 1



## ప్రహరీగోడ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**పెద్దవడుగూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండల కేంద్రంలో మార్కెట్‌యార్డు ప్రహరీగోడ నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన భూమిపూజలో ఆయన పాల్గొని పనులు ప్రారంభించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో 2కెరన్



2కెరన్ నిర్వహిస్తున్న దృశ్యం

**యల్లనూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎఎస్ఐ సంపత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 2కెరన్ నిర్వహించారు. రన్ ఫర్ యూనిట్‌లో భాగంగా సమైక్యతను చాటుతూ పోలీసుస్టేషన్ నుండి మెయిన్ రోడ్డు, బస్టాండ్ వరకు సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్‌వల్లభాయ్‌పటేల్ జయంతి



సర్దార్‌వల్లభాయ్‌పటేల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**యల్లనూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలాపురం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచు రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్‌వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్పంచు రామాంజులరెడ్డి సర్దార్‌వల్లభాయ్‌పటేల్ చి త్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ సర్దార్‌వల్లభాయ్‌పటేల్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, సర్వేయర్లు మహేష్, శంకర్, వార్డు మెంబర్ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్‌పై టిడిపి శ్రేణులు హర్షం



బాణసంచా కాల్చుతున్న టిడిపి నాయకులు

**పుట్లూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై మండలంలోని తేదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు ఆధ్వర్యంలో కొండుగారికుంట గ్రామంలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రతిపక్షంపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తోందని, కానీ న్యాయం ఎప్పటికీ గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సుయాత్రను జయప్రదం చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**పుట్లూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

లౌకికవాదం ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి కోసం చేపట్టిన ప్రజారక్ష భేరి సిపిఎం పార్టీ బస్సుయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సూరి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బస్సుయాత్ర నవంబర్ 1వతేదీన సాయంత్రం 5 గంటలకు తాడిపత్రికి చేరుకుంటుందన్నారు. ఈ యాత్రకు పెద్దఎత్తున రైతులు, కూలీలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ బస్సుయాత్ర నవంబర్ 14వరకు కొనసాగి 15న విజయవాడలో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు వేలాదిగా ప్రజలు, రైతులు, కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకటచౌదరి, మండల నాయకులు పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, రైతులు రామచంద్రారెడ్డి, కంబగిరి, వెంకటరాముడు, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాల్లో అన్నదానం

**యాడికి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి, మండల కేంద్రంలోని అగాపే వృద్ధాశ్రమాల్లో మంగళవారం యాడికి మండల మాజీ ఎంపిపి బాలాజీ చంద్రశేఖర్‌చౌదరి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన అభిమానులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, రాజశేఖర్ నాయుడు, పతి నారాయణస్వామి, నరసింహచౌదరి, హాజీబాష, యాడికి కిట్టు, తేదేపా నాయకులు, అగాపే వృద్ధాశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా నుండి వైకాపాలో చేరిక

**యాడికి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

మండలంలోని రాయలచెరువు గ్రామంలో 10 కుటుంబాల వారు తేదేపా నుండి వైకాపాలో చేరారు. రాయలచెరువు, కేశవరాయునిపేట గ్రామాలకు చెందిన 10 కుటుంబాల వారు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైకాపాలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, నాగేష్, రషీద్, లక్షుంపల్లి సర్పంచు పద్మనాభరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్, కొట్టే వెంకటరామిరెడ్డి, జయరామిరెడ్డి, సుబ్బయ్య, చందన శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్‌వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



దేశ సమైక్యత చాటుతున్న విద్యార్థుల ప్రదర్శన

**యాడికి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని విజన్ ప్రైవేటు పాఠశాలలో మంగళవారం ఐరన్‌మ్యాన్ ఆఫ్ ఇండియా సర్ధార్‌వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయులు కోటి, శేఖర్, అమర్, శీన, దాదా, సుజా, దివ్య, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ రావడంతో టిడిపి సంబరాలు

**యాడికి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తేదేపా నాయకులు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మంగళవారం బెయిల్ రావడంతో మండల కేంద్రంలో టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద, రాయలచెరువులోని కూడలి వద్ద మండల టిడిపి నాయకులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమనాయుడు, మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, నాగమునిరెడ్డి, రామచంద్రారెడ్డి, రవికుమార్‌రెడ్డి, చలమారెడ్డి, విక్రమ్, నాగేశ్వర్, పెట్రోల్ పంపు సత్య, నీలకంఠారెడ్డి, మోపిరెడ్డి, రాజారెడ్డి, మణిరెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసులు, హరినాథ్‌రెడ్డి, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సచివాలయం ప్రారంభం

**యాడికి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న సర్పంచు తలారి అరుణనాగేష్

మండలంలోని రాయలచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం-2ను మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. సచివాలయ వ్యవస్థతో ప్రజలకు సమకూరే ప్రయోజనాలు దేశమంతా తెలిసి వచ్చిందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకునే నిర్ణయాలు ప్రజలకు ఎంతో దోహద పడుతున్నాయని మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, సర్పంచు తలారి అరుణనాగేష్, వైస్‌ఎంపిపి హసీనాబేగం, తలారి నాగేష్, రషీద్, రవి, శివయ్య, రంగా, జిలాన్, హనుమంతరెడ్డి, నారాయణరెడ్డి, కార్యదర్శి అరుణ్, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాంపల్లిలో గడపగడపకు

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

మండలంలోని వెంకటాంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాల లబ్దిని వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి నెలా ఫించన్లు అందుతున్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. అర్హత వుండి పథకాలు రాని వారు వుంటే స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వారికి పథకాలు వర్తించేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఆభరణం వితరణ

**యాడికి(తాడిపత్రి), అక్టోబరు31,ప్రభాతవార్త**



ఆలయ నిర్వహకులకు ఆభరణం అందజేత

మండల పరిధిలోని రాయలచెరువు సుంకులమ్మ దేవాలయంలోని అమ్మవారికి దాతలు రూపాదేవి, కుళ్లాయిస్వామి రూ.2 లక్షల విలువైన బంగారు ఆభరణాన్ని మంగళవారం విరాళంగా అందజేశారు. అమ్మవారి ఆలయ ఆవరణంలో శీతలపానీయాల దుకాణం నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు పండంటి కుమారుడు జన్మించడంతో మొక్కుబడి చెల్లింపులో భాగంగా ఈ బంగారు ఆభరణాన్ని అమ్మవారికి కానుకగా అందించినట్లు దాతలు తెలిపారు. ఆలయ నిర్వహకులు భీమలింగప్ప, నాగచంద్రయ్యల చేతుల మీదుగా అమ్మవారికి సదరు ఆభరణాన్ని అలంకరింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు దాతలు విందు భోజనం ఏర్పాటు చేశారు.

## అర్హులకు ఇంటిపట్టాలు మంజూరు చేస్తాం



ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కదిరి టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

అర్హులైన ప్రతి పేదవానికి ఇంటిపట్టాలు మంజూరు చేస్తామని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్ల పల్లి పంచాయితీలో ప్రభుత్వ ప్రతిష్టఆత్మకంగా చేపట్టిన ఇంటి పట్టాల పంపిణీలో భాగంగా 64 కుటుంబాలకు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి చేతులు మీదుగా లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి, తహశీల్దారు, సర్పంచులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు పాటుపడ్డ వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపి, జడ్పిటిసి

**ఓబుళదేవరచెరువు, ఆక్టోబర్ 31, ప్రభాతవార్త**

జాతీయ సమైక్యతకు భారతదేశాన్ని ఒక్కటిగా చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఎంపీపి కార్యలయంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి పర్వీన్‌భాను, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ వరలక్ష్మి లు పాల్గొన్నారు. అనంతరం దేశ సమైక్యత, సమగ్రతలకు అంకితభావంతో పాటు పడదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాట్లో పాల్గొన్నాడన్నారు. స్వాతంత్ర్యానంతరం రాజరిక సంస్థానాలను సమైక్య భారతవనిలోకి విలీనం చేయడానికి ఎనలేని కృషి చేశాడని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షామీర్‌బాష, అగ్రి బోర్డు ఛైర్మెన్ లక్ష్మిరెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు రెడ్డెప్ప, సీనియర్ అసిస్టెంట్ గజ్జల శ్రీనివాసరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, వైసిపి నాయకులు వెంకటరెడ్డి, బాలునాయక్‌తో పాటు ఎంపిడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబుకు బైయిల్ రాకతో సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు



సంబరాల్లో టిడిపి శ్రేణులు

**ఓబుళదేవరచెరువు, ఆక్టోబర్ 31, ప్రభాతవార్త**

స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపి హైకోర్టు మధ్యంత బైయిల్ మంజూరు చేయడంతో మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు బాణా సంచాపేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఓడీచెరువులోని అంబేద్కర్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తున చేరుకుని బాణా సంచా పేల్చారు. అదే విధంగా కొండకమర్లలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో బాణా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చంద్రబాబుతో జగన్ చలగాటం ఆడుతున్నారని బాబు నిప్పులాంటి నిఖార్సయిన వ్యక్తిని వైసిపిని దహించివేస్తారన్నారు. భవిష్యత్తు తరాల కోసం బాబు చేసిన కృషి ఎనలేనిదని యావత్ ప్రపంచం అంతా కీర్తిస్తోందన్నారు. జగన్ అంటే వినాశనం అని బాబు అంటే సంపద సృష్టికర్త అని ప్రజలు అంటున్నారన్నారు. జగన్ కుట్రలు ప్రజలు గమినిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి జయచంద్రారెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాద్రి, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి కిరేనాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర, మైనార్టీ సెల్ కార్యదర్శి గండికోట ఇర్షాద్, నియోజకవర్గ ఐటిడిపి ఉపాధ్యక్షుడు పొగాకు షానవాజ్, నాయకులు శమూన్, సంఘాల శ్రీనివాసులు, బడిశం సురేష్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజినేయులు, సి సురేష్, బత్తినిపల్లి చలపతి, పందిపోట శంకరతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడిసిసి బ్యాంకు సేవలు వినియోగించుకోండి



బ్యాంకు పథకాలపై అవగాహన కలిగిస్తున్న అసిస్టెంట్ మేనేజర్

**ఓబుళదేవరచెరువు, ఆక్టోబర్ 31, ప్రభాతవార్త**

ఏడిసిసి బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని అన్ని రకాల రుణాలపై అత్యల్ప వడ్డీకే రుణాలు అందచేస్తున్నట్లు సింగిల్ విండో అధ్యక్షులు రామసుబ్బారెడ్డి రైతులకు తెలియచేశారు. మంగళవారం స్థానిక ఏడిసిసి బ్యాంకు వద్ద రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామాసుబ్బారెడ్డతో పాటు ఏడిసిసి బ్యాంకు మేనేజర్ అర్చన, సూపర్ వైజర్ బ్రహ్మాచారి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవళ్ళికలు మాట్లాడుతూ....అన్ని రకాల పంట రుణాలపై రైతులకు అత్యల్ప వడ్డీకే అందిస్తున్నామన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కొరకు ఆవుల కొనుగోళ్లకు రుణాలు అందిస్తున్నామన్నారు. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు ప్రోత్సహిస్తు మరింత అభివృద్ధి చెందేందుకు రుణాలు అందచేస్తున్నామన్నారు. ఘర్ ఘర్ కేసిసి అభియాన్‌పై రైతులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో స్టాఫ్ అసిస్టెంట్ గీతాంజలి, పిఏసిఎస్ సిఈఓ రామమోహన్, పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు మధుసూదన్‌నాయుడుతో పాటు బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

**యల్లనూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

మండలంలోని సింగవరం వద్ద చిత్రావతి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం సిఐ సుబ్రమణ్యం సీజ్ చేశారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి మైన్స్ అండ్ జియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్‌కు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు.

## ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కందికుంట



ప్రార్థనల్లో పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

**కదిరి టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

పాలస్తీన ప్రజల కోసం ప్రపంచ శాంతి కోసం ముస్లిం సోదరులు మంగళవారం కదిరిపట్టణంలోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రార్థనల్లో కదిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. జరుగుతున్న యుద్ధంలో ఆక్రోషణకు గురవుతున్న ప్రజలకు శాంతి చేకూరాలని ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించారు. అల్లా దీవెనలతో యుద్ధ విముక్తి కలగాలని కోరుతున్నామన్నారు. కందికుంట వెంట టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఇస్మాయిల్, ఖాదర్ బాషా, సాధిక్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాబుకు బెయిల్‌పై టిడిపి సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

**అమడగూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

స్కిల్ డవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ అయిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో మండలంలోని వివిధ గ్రామాల టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ముందుగా మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బస్టాండ్‌లో టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆంధ్ర ప్రజలను అభివృద్ధి బాటలో పయనింపచేయాలన్నారు. సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజులునాయుడు, మహిళా అధ్యక్షురాలు గాయత్రి, నియోజకవర్గం కార్యదర్శి రామాంజులు, రైతు సంఘం అధ్యక్షులు వంటూరు ఆదినారాయణరెడ్డి, తెలుగుయువత కృష్ణారెడ్డి, టిఎన్‌టియుసి స్టూడియో మూర్తి, సప్లయర్ రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు, భాస్కర్‌రెడ్డి, ఐటిడిపి శీన, మాజీ సర్పంచు పూలుకుంట గంగలమ్మ, తిరుపాల్, నారాయణ, బాలు, మారుతి నంజిరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడే హరినాయక్‌కు సన్మానం



మూడే హరినాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ ఎస్‌టి మోర్చా జోనల్ ఇన్‌చార్జ్‌గా ఎంపికైన మండలంలోని గోపాలనాయక్‌తాండాకు చెందిన మూడే హరినాయక్‌ను మంగళవారం స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలో కష్టపడే వారికి ఎప్పటికి గుర్తింపు వుంటుందన్నారు. తనను శ్రీసత్యసాయి, అనంతపురం, నంద్యాల, కర్నూల్ జిల్లాలకు ఇన్‌చార్జ్‌గా నియమించడం ఆనందంగా వుందన్నారు. తనకు అవకాశం కల్పించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్‌టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వర, ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, రొద్దం ఉత్తమరెడ్డికి, వజ్రభాస్కర్‌రెడ్డి, తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీ దృశ్యం

**యాడికి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మంగళవారం పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలు, యువకులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ సమైక్యత దివస్‌ను పుర్కరించుకుని యాడికి గ్రామంలో రన్ ఫర్ యూనిట్‌లో భాగంగా జాతీయ సమైక్యతను చాటుతూ పోలీసులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలతో కలిసి 2కెరన్ నిర్వహించారు. అనంతరం సాయంత్రం యాడికి గాంధీ కూడలి, శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం ప్రధాన రహదారి గుండా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యువకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మతల్లి మహోత్సవం



పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవితో యాడికి మండల నాయకులు

**యాడికి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

యాడికి మండల సరిహద్దు గ్రామమైన బూరుగల గ్రామంలో మంగళవారం వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన గంగమ్మతల్లి మహోత్సవ కార్యక్రమానికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్ పాల్గొన్నారు. అనంతరం పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవితో స్థానిక విషయాలపై ప్రస్తుత రాజకీయాలపై చర్చించినట్లు వైకాపా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చిక్కేపల్లి ఆదినారాయణరెడ్డి, నాగరాజు, రామమోహన్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

